క్లుప్తంగా

వధూవరులను ఆశీర్వదించిన వైవీ



వధూవరులను ఆశీర్వదిస్తున్న వైవీ సుబ్బారెడ్డి

అద్దంకి: వైఎస్సార్ సీపీ బాపట్ల జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు.. మండలంలోని మణికేశ్వరం గ్రామానికి చెందిన ఈదా శ్రీనివాసరెడ్డి మేకోడలు తనుబొద్ది యశశ్వని, బొమ్మిరెడ్డి చిన్మయ సంజయ్ రెడ్డి వివాహం శనివారం హైదరాబాదులో జరిగింది. ఆ వివాహానికి వైఎస్సార్ సీపీ రాజ్యసభ సభ్యుడు, మాజీ టీటీడీ బోర్డు చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

సాహిత్య పురస్కారానికి 'చదలవాడ' ఎంపిక



పత్రాన్ని ఆవిష్కరిస్తున్న పెద్దలు

అద్దంకి: మండలంలోని తిమ్మాయపాలెం గ్రామానికి చెందిన చదలవాడ లక్ష్మీ నరసింహారావుకు పుట్టంరాజు బుల్లెయ్య రామలక్ష్మమ్మ సాహిత్య పురస్కారాన్ని ఈ నెల 23న అందజేయనున్నారు. పుట్టంరాజు కళాక్షేత్రంలో సత్కారం జరుగుతుందని సంఘ అధక్షుడు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి శనివారం చెప్పారు. ఈ సందర్భంగా సన్మాన సభ పత్రాన్ని ఆవిష్కరించారు. వారణాసి రఘురామశర్మ, చుండూరి మురళీ సుధాకరరావు, కుందా సుబ్బారావు, నిమ్మరాజు నాగేశ్వరరావు, కె. పాపారావు, ఆర్ఆర్ రాశేఖర్, కె. కుమార్ పాల్గొన్నారు.

ఇన్‌స్పైర్ అవార్డులకు ఇద్దరు ఎంపిక



అవార్డుకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

వేటపాలెం: అక్కాయిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు ఇన్‌స్పైర్ అవార్డులకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు భవనం భద్రిరెడ్డి శనివారం తెలిపారు. 7, 8 తరగతులు చదువుతున్న గవిని సుమా మల్లేశ్వరి, బెల్లంకొండ వైష్ణవి ఎంపికైనట్లు తెలిపారు. గైడ్ టీచర్స్‌గా వ్యవహరించిన కరోడి శ్రీనివాసరావు, బూదాటి అనురాధ అభినందించారు. విశ్రాంత ఉపాధ్యాయలు యం. జయరావు, శ్రీనివాస రెడ్డి, అంజమ్మ, బాలసుబ్రమణ్యం, ఖమ రున్నిసా బేగం, వి. రమణ పాల్గొన్నారు.

మద్దతు ధరకు కొనుగోలు చేయాలి



గవినివారిపాలెంలో మాట్లాడుతున్న రమణారెడ్డి

చీరాల టౌన్: ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాల ద్వారా పంటను కొనుగోలు చేయాలని వైఎస్సార్‌సీపీ రైతు విభాగం అధ్యక్షుడు కావూరి రమణారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని గవినివారిపాలెం గ్రామంలో రైతులు పండించిన మొక్కజొన్న పంటలను పరిశీలించి మాట్లాడారు. ఇసుక నేలల్లో మొక్కజొన్న పంటలను సాగు చేసిన రైతుల పంటలను ప్రభుత్వం కొనుగోలు చేయకుండా కాలయాపన చేయడంతో దళారులు ఇష్టాను సారంగా వ్యవహరిస్తూ తక్కువ ధరకు మొక్కజొన్నలను కొనుగోలు చేసి రైతులను మోసం చేస్తున్నారన్నారు. గవినివారిపాలెం, తోటవారిపాలెం, పిట్టుకువారిపాలెం, కావూరివారిపాలెం గ్రామ పంచాయతీల్లో మొక్కజొన్న పంట పండించిన రైతులకు ప్రభుత్వ మద్దతు ధర క్వింటాకు రూ.2250 నిర్ధారించినప్పటికీ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో దళారులు అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు.

శింగరకొండ దర్శిని

అద్దంకి: క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం ఫాల్గుణ మాసం ఉత్తర నక్షత్రం విదియ తిధి సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజలు చేస్తారని దేవస్థాన ఏసీ తిమ్మనాయుడు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం బిందె తీర్థం, మధ్యాహ్నం 1.00 గంట నుంచి 1.30 గంట వరకు పంచ హారతుల పూజ నిర్వహిస్తారు. రాత్రి 7 గంటల నుంచి 7.45 గంటల వరకు జరిగే ప్రదోషకాలార్చన అనంతరం ఆలయం మూసివేస్తారు.

ముగిసిన ఇంటర్ పరీక్షలు

పర్చూరు (చిన్నగంజాం): ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని చీఫ్ సూపరింటెండెంట్ జి. రవి కుమార్, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్ బి. సునీత శనివారం తెలియజేశారు. పర్చూరు బీఏఆర్‌అండ్‌టీపీ ప్రభుత్వ జూనియర్ కాలేజీ, నాగులపాలెం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకులం కాలేజీ, నూతలపాడు.. ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఈ మూడు కాలేజీల్లో 1066 మందికి విద్యార్థులకు గాను 989 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు.

'పరీక్ష'లో నిరీక్షణ లేకుండా!

- హాల్ టిక్కెట్ చూపిస్తే ఉచిత ప్రయాణం
- పదో తరగతి విద్యార్థులకు ఉపయోగం

చీరాల అర్బన్:

విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలంటే పదోతరగతి తొలిమెట్టు. ఇక్కడ మంచి మార్కులు సాధిస్తే ఆ తర్వాత చదివే ఉన్నత విద్యలో రాణిస్తారు. సోమవారం నుంచి పదోతరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. మంచి మార్కులు సాధించేందుకు కసరత్తు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులకు ఉపయోగకరంగా ఉండేందుకు ఆర్టీసీ వారికి బాసటగా నిలవనుంది. పరీక్షలు రాయడానికి వెళ్లే వారు తమ కేంద్రాలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేయవచ్చని తెలిపింది.

ఈ నిర్ణయంతో విద్యార్థులు, తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు ఈ అవకాశం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో ఏటా పదో తరగతి పరీక్షలు రాస్తుంటారు. వీరిలో చాలా మంది సమీప గ్రామాల్లోని పరీక్ష కేంద్రాలకు వెళ్ళాల్సి ఉంటుంది. ఆర్టీసీ బస్సుల్లో కొందరు, మరికొందరు ప్రైవేటు వాహనాలపై ఆధారపడాల్సి ఉంటుంది. అయితే ఈ ఏడాది వీరిపై ఎటువంటి ఆర్థిక భారం పడకుండా ఆర్టీసీ నిర్ణయం తీసుకుంది. చిన్నారులకు ఆర్థిక భారం తగ్గించింది.. భద్రతకు అవకాశం ఉంటుందని తల్లిదండ్రులు పేర్కొంటున్నారు.



పరీక్షకు సిద్ధమవుతున్న విద్యార్థులు

హాల్‌టిక్కెట్ చూపిస్తే చాలు

పదో తరగతి విద్యార్థి హాల్‌టిక్కెట్ చూపిస్తే తన గ్రామం నుంచి పరీక్ష కేంద్రం ఉన్న ప్రాంతానికి ఉచితంగా పరీక్ష రోజుల్లో ప్రయాణం చేయవచ్చు. ఇందు కోసం విద్యాశాఖతో ఆర్టీసీ అధికారులు సమన్వయం చేసుకుంటున్నారు. చీరాల మండలంలో 16 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 954 మంది విద్యార్థులు ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు రాస్తున్నారు. అలానే చీరాల మండలంలోని 26 ప్రైవేటు పాఠశాలలకు చెందిన 1399 మంది పరీక్షలు రాస్తున్నారు.

> **ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**
>
> విద్యార్థులు అందుబాటులో ఉన్న పల్లెవెలుగు బస్సుల్లో వారి గ్రామాల నుంచి పరీక్ష కేంద్రాలకు ఉచితంగా చేరుకోవచ్చు. కండక్టర్‌కు హాల్‌టిక్కెట్ చూపించాలి. బస్సులు తిరిగే సర్వీస్ రూట్లలో ఉన్న పరీక్ష కేంద్రాలకు ఈ అవకాశం ఉంటుంది.
>
> జి.శ్యామల, డిపో మేనేజర్, చీరాల

ఆరోగ్య మిత్రల సమస్యలు పరిష్కరించండి



డాక్టర్ ప్రవీణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న జిల్లా అధ్యక్షుడు రాజు

చీరాల రూరల్: ఎన్‌టీఆర్ వైద్యసేవ పథకంలో దీర్ఘ కాలంగా పనిచేస్తున్న ఆరోగ్యమిత్రల సమస్యలు పరిష్కరించాలని ఆరోగ్య మిత్రల జిల్లా అధ్యక్షుడు బడుగు రాజు అన్నారు. జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న ఆరోగ్యమిత్రల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం బాపట్ల జిల్లాలోని ఆరోగ్య మిత్రల జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ్ కుమార్‌కు ఆరోగ్య మిత్రలు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బడుగు రాజు మాట్లాడారు. ఎన్‌టీఆర్ వైద్యసేవ పథకంలో ఆరోగ్య మిత్రలుగా గత 17 సంవత్సరాలుగా పనిచేస్తున్నప్పటికీ సమస్యలను పరిష్కరించడంలేదన్నారు. సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా ఈనెల 17, 24 తేదీల్లో జిల్లాలోని సమన్వయకర్తల కార్యాలయాల ఎదుట నిరసన తెలియజేయనున్నట్లు చెప్పారు. అలానే 27న గుంటూరు మంగళగిరిలోని ఎటీఆర్ వైద్యసేవ ట్రస్టు వద్ద గాంధేయ మార్గంలో శాంతియుతంగా నిరసన తెలియజేయనున్నామని తెలిపారు. చనిపోయిన ఆరోగ్య మిత్ర కుటుంబ సభ్యులకు రూ. 15 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్ రూ. 10 లక్షలు చెల్లించాలని, కనీసవేతనాలు అమలు చేయాలని, ఫీల్డ్ సిబ్బందికి ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.

మొక్కజొన్న పొలం పరిశీలన



కేవీపాలెంలో మొక్కజొన్న పైరు పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

బల్లికురవ: రబీలో సాగుచేసిన మొక్కజొన్న కల్తీ విత్తనాలతో 80 రోజులైనా కండెలు కావటం లేదని మండలంలోని కొమ్మినేనివారిపాలెం గ్రామ రైతు బొబ్బాల వెంకటరావు, వ్యవసాయశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుతో శనివారం శాస్త్రవేత్తల బృందం పైరును పరిశీలించారు. వెంకటరావు ఒంగోలులో టైసస్ మొక్కజొన్న విత్తనాలు కొనుగోలుతో 4 ఎకరాల సాగుతో సుమారు లక్ష పైచిలుకు పెట్టుబడులు పెట్టారు. దిగుబడులు లేకపోవటంతో విత్తనాల్లో కల్తీ జరిగిందని శాస్త్రవేత్తల ముందు ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ పరిశోధన లాంఫామ్ శాస్త్రవేత్తలు డీపీవీ చంద్రమోహన్‌రెడ్డి, ఎ. దయానా గ్రేస్, మార్టూరు వ్యవసాయశాఖ ఏడీఏ కేవీ శ్రీనివాసరావు, ఏఓ ఎస్‌వీపీ కుమారి విత్తన కంపెనీ ప్రతినిధితో పరిశీలించారు. మొక్కజొన్న పైరును పరీక్షించి ల్యాబ్‌కు తీసుకెళ్తున్నట్లు చెప్పారు. ప్రతి రైతు సర్టిఫైడ్ విత్తనాలు కొనుగోలుతో విధిగా బిల్లుపొందాలని శాస్త్రవేత్తలు సూచించారు.

ప్లాస్టిక్‌తో పర్యావరణానికి విఘాతం



వాడరేవులో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎంపీడీఓ శివసుబ్రమణ్యం, తహసీల్దార్ గోపీకృష్ణ, ఇతర అధికారులు



పర్చూరులో ప్లాస్టిక్‌పై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

చీరాల టౌన్: పర్యావరణానికి హాని చేసి అనేక ఇబ్బందులకు గురిచేసే ప్లాస్టిక్ వాడకాలను ప్రతి ఒక్కరూ ఆపివేయాలని, పర్యావరణానికి మేలు చేసేలా గుడ్డ సంచులు వినియోగించాలని తహసీల్దార్ కె.గోపికృష్ణ, ఎంపీడీఓ శివసుబ్రమణ్యం సూచించారు. శనివారం మండలంలోని వాడరేవు గ్రామ పంచాయతీలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర దివస్ కార్యక్రమంలో భాగంగా రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఐసీడీఎస్, ఐకేపీ, విద్యాశాఖ ఉద్యోగులు, సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్తులతో స్వచ్ఛాంధ్ర ర్యాలీ నిర్వహించారు. తీరం ఒడ్డున పరిశుభ్రతా కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలతో కలిసి అధికారులు ప్రతిజ్ఞ చేయించారు. ఎంపీడీఓ, తహసీల్దార్ మాట్లాడుతూ ప్లాస్టిక్ భూతం ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. మానవాళికి, జంతువులకు తీవ్ర ఇబ్బందులకు గురిచేసే ప్లాస్టిక్‌ను నిలిపివేసి గుడ్డ సంచులను వాడటం వలన మేలు జరుగుతుందన్నారు. మొక్కలు నాటి సంరక్షణ చేయాలని, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రతకు ప్రాధాన్యతనివ్వాలన్నారు. గ్రామ ప్రత్యేకాధికారి, మండల ఏఓ సుమతి, ఈవోఆర్డీ రామకృష్ణ, వెలుగు ఏపీఎం మధుసూధనరావు, వీఆర్వో శేఖర్, సచివాలయాల ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వేటపాలెం: ప్లాస్టిక్ వాడకం పర్యావరణానికి ప్రమాదకరమని ఎంపీఈఓ రాజేష్ బాబు పేర్కొన్నారు. శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. పందిళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సింగిల యూజ్ ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వాడకవల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు వివరించారు. తహసీల్దార్ పార్వతి, అంజిబాబు, హెచ్‌ఎం శేఖరరావు, చెరుకూరి రాంబాబు, బండ్ల భారతి, బుద్ధి మోహనరావు, ఉమ్మిటి వేణుగోపాలరావు, గుంటూరు శివశంకర్, తోట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పర్చూరు (చినగంజాం): పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ వాడొద్దని ఎంపీడీఓ వి. ప్రద్యుమ్నకుమార్ పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది అధికారులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. చుట్టూ ఉన్న పరిసరాలను కాలుష్యం చేయవద్దన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయం నుంచి ఇంకొల్లు రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈఓపీఆర్డీ కె. సత్యనారాయణ, హౌసింగ్ ఏఈ రమేష్, పంచాయతీ రాజ్ ఏఈ శ్రీనివాసరావు, కార్యదర్శి మస్తాన్‌రావు, షేక్ గౌస్, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

ప్లాస్టిక్ సంచులు నిషేధించండి

బల్లికురవ: ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ కవర్లు నిషేధిస్తూ గోనె సంచులను వెంట తీసుకెళ్లాలని ఎంపీడీఓ కె. కుసుమకుమారి కోరారు. స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్రలో భాగంగా శనివారం వైదన గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు. గోనె సంచి తెచ్చుకుంటేనే సరుకులు విక్రయించాలన్నారు. తహసీల్దార్ రవినాయక్ ఈవోఆర్డీ సుమతి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ గిరి నాయక్, సర్పంచ్ మేడా జయలక్ష్మి, స్థానిక నేతలు పాల్గొన్నారు.



వైదనలో ర్యాలీ



గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీడీఓ

అద్దంకి రూరల్: స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్రా కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని వెంపరాల గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామ సభలో ఎంపీడీఓ బి. సింగయ్య గ్రామస్తులకు ప్లాస్టిక్ వాడకం నిషేధంపై అవగాహన కల్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. పంచాయతీల విస్తరణాధికారి ఆర్‌వీఎస్ ప్రసాదరావు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీఓ పంచాయతీ కార్యదర్శులు, గ్రామసర్పంచ్ సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

పది విద్యార్థులకు మెటీరియల్ అందజేత



యద్దనపూడి: పరీక్ష మెటీరియల్ అందుకున్న విద్యార్థులతో రోటరీ క్లబ్ సభ్యులు



చినగంజాం: విద్యార్థులకు మెటీరియల్ అందజేస్తున్న దాతలు, ఉపాధ్యాయులు

చినగంజాం: మండలంలోని రాజుబంగారుపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో పబ్లిక్ పరీక్షకు హాజరవుతున్న పదో తరగతి విద్యార్థులకు దాతలు శనివారం మెటీరియల్ అందజేశారు. ముందుగా పాఠశాలలో శాస్త్రోక్తంగా సరస్వతీ దేవి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు సరస్వతి ట్యూషన్ సెంటర్ నిర్వాహకుడు వడ్లమూడి వేణు పరీక్ష రాసుకునేందుకు అవసరమైన అట్టలు, గ్రామానికి చెందిన ఎస్. వెంకట రమణారెడ్డి, ఎం. వెంకట కృష్ణారెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయుడు పి. పద్మనాభం పెన్నులు, స్కేళ్ళు.. సైన్యంలో పనిచేస్తున్న ఎం. అంకమ్మరెడ్డి, ఆర్. మాధవరెడ్డి, శ్రీనివాసరెడ్డి, పి. అంకమ్మరెడ్డి విద్యార్థులకు జామెంట్రీ బాక్స్‌లు బహూకరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రంగని శ్రీనివాసరెడ్డి, ఆర్. పోతురాజు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మార్టూరు: మండలంలోని అన్ని పరీక్ష కేంద్రాల్లో సోమవారం నుంచి నిర్వహించనున్న పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ ఎంసీహెచ్ వస్త్రం నాయక్ శనివారం తెలిపారు. సుమారు 957 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఆరోగ్యశాఖ సిబ్బందిని సిద్ధంగా ఉంచామన్నారు.

యద్దనపూడి: మండలంలోని జాగర్లమూడి ఏఎస్ ఉన్నత పాఠశాల, పోలూరు పీఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 35 మంది 10 వ తరగతి విద్యార్థులకు పర్చూరు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మెటీరియల్ అందజేశారు. శనివారం రోటరీ క్లబ్ సభ్యులు కొల్లా సుబ్బారావు, భార్య సామ్రాజ్యం.. అట్టలు, పెన్నులు, పెన్సిళ్ళు, ఎరేజర్ మొదలైన వస్తువులను అందజేశారు, ఇన్‌చార్జ్ అధ్యక్షుడు నాగభైరు శ్రీనివాసరావు, కార్యదర్శి కోమటి ఆంజనేయులు, సీనియర్ సభ్యులు కేఎస్‌ఆర్‌కే ప్రసాద్, కొల్లా సుబ్బారావు పాల్గొన్నారు.

క్లాప్ మిత్రలతో ఆరోగ్యం



వైదనలో క్లాప్ మిత్రాలను సత్కరిస్తున్న డిప్యూటీ సీఈఓ

బల్లికురవ: గ్రామాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచటంతో క్లాప్‌మిత్రల సేవలు ప్రశంసనీయమని డిప్యూటీ సీఈవో బాలమ్మ కొనియాడారు. శనివారం మండలంలోని వైదన గ్రామంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను ఆమె పరిశీలించారు. తడిచెత్త, పొడిచెత్తను వేర్వేరుగా సేకరించి చెత్తనుంచి సంపద కేంద్రాలకు తరలించాలన్నారు. సంపద కేంద్రాల్లో వర్మీ కంపోస్టు తయారు చేయటం వల్ల గ్రామ పంచాయతీల్లో ఆదాయం పెంచుకోవచ్చన్నారు. కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో క్లాప్ మిత్రలను సత్కరించి ఆమె బహుమతులు అందజేశారు. ఎంపీడీఓ కుసుమ కుమారి, ఈవోఆర్డీ దాసరి సుమతి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ గిరినాయక్, సెక్రటరీ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చెన్నకేశవ స్వామి ఆలయ వార్షికోత్సవం



అలంకరణలో చింతపల్లిపాడు చెన్నకేశవ స్వామి మూల విరాట్

యద్దనపూడి: మండలంలోని చింతపల్లిపాడులో వేంచేసియున్న చెన్నకేశవ స్వామి అనంత వార్షికోత్సవం శనివారం నిర్వహించారు. నారాయణం శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో ఆగమ సంప్రదాయ పద్ధతిలో సుప్రభాత సేవ, తోమాల సేవ, మండల ఆరాధనలు, మూలమూర్తి విశేష అర్చనలు నిర్వహించారు. అనంతరం భక్తులు స్వామి వారికి చేయించిన రజిక కిరీటాలను మూల మూర్తులు, ఉత్సవ మూర్తులకు అలంకరించారు.

నూరు శాతం స్త్రీనిధి రికవరీ చేయాలి



మాట్లాడుతున్న సెర్ప్ అధికారులు



మాట్లాడుతున్న డీజీఎం నాగసుబ్రహ్మణ్యం

జె.పంగులూరు: స్త్రీనిధి రికవరీ నూటికి నూరు శాతం చూపించాలని, వీవోఏలకు సెర్ప్ అధికారి సి. నాగసుబ్రమణ్యం తెలిపారు. స్థానిక వెలుగు కార్యాలయంలో శనివారం సెర్ప్ అధికారి పి. నాగసుబ్రమణ్యం ఆధ్వర్యంలో జరిగిన సభలో మాట్లాడారు. ఈ నెల 20 తేదీకి ఓడీ ఉన్న గ్రామ సంఘం రికవరీ పూర్తి చేయాలని తెలిపారు. ఏజీఎం నాగశంకర్, స్త్రీనిధి మేనేజర్ శ్రీనివాసరావు, ఏపీఎం ప్రసాద్‌బాబు, మండల సమాఖ్య అధ్యక్షురాలు భారతి, సీసీలు సాల్మన్, చంద్ర, సురేష్, వీవోఏలు పాల్గొన్నారు.

ఇంకొల్లు(చినగంజాం): స్త్రీ నిధికి సంబంధించిన మొండి బకాయిల వసూళ్లపై దృష్టి పెట్టి చెల్లింపులు చేయించాలని స్త్రీ నిధి డీజీఎం సి. నాగసుబ్రహ్మణ్యం అన్నారు. మండల వెలుగు కార్యాలయంలో శనివారం ఏపీఎం అనురాధ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడారు. రూ. 19 లక్షలు.. మార్చి 31 నాటికి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏజీఎం కె. నాగబాబు, స్త్రీ నిధి మేనేజర్ శ్రీనివాసరావు హాజరయ్యారు.

ఘనంగా కాన్షీరాం జయంతి



కాన్షీరాం విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న నాయకులు

చీరాల రూరల్: మహాత్మా జ్యోతిరావ్ పూలే, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సిద్ధాంతాలను అనుసరించి బహుజన్ సమాజ్ పార్టీని స్థాపించి బహుజనులకు రాజ్యాధికారాన్ని అందించిన గొప్పవ్యక్తి కాన్షీరాం అని ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో కాన్షీరాం 91వ జయంతిని శనివారం స్థానిక గడియార స్తంభం సెంటర్లోని ఆయన విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. గొర్రెపాటి రవి కుమార్ మాట్లాడుతూ ఉత్తర ప్రదేశ్‌లో పేద కుటుంబంలో జన్మించిన కాన్షీరాం బహుజన్ సమాజ్‌పార్టీని స్థాపించి ఆ రాష్ట్రానికి ఒక దళిత ముఖ్యమంత్రినిచేసి దేశ రాజకీయాలను తనవైపు తిప్పుకునేలా చేశారని చెప్పారు. ఉత్తరప్రదేశ్‌లో దళిత మహిళ కుమారి మాయావతిని నాలుగు సార్లు ముఖ్యమంత్రినిగా చేసిన ఘనత ఆయనదేనన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఇచ్చిన ఓటు హక్కు అమ్ముకోకుండా బహుజనులకు ఓట్లు వేసుకుంటే రాజ్యాధికారం సాధించవచ్చునని చెప్పారు. చిట్టిమాల సంగీతరావు, వల్లెపు వాసు, కలాం, పుల్లయ్య, వంశీకృష్ణ, పృధ్వీరాజ్, శివప్రసాద్, జితేంద్ర, శీలం రవి, జిలాని, నాతాను,సుధాకర్,ఆదాము, పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఇఫ్తార్ విందు



ద్రోణాదుల మదీనా మసీదులో ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లింలు

మార్టూరు: పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ద్రోణాదుల గ్రామంలోని ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. స్థానిక మదీనా మసీదు నందు రంజాన్ ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు గడ్డం మస్తాన్వలి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఇచ్చారు. ముదావల్లి, షేక్ ముస్తఫా, పఠాన్ బాబు, షేక్ ఇమామ్, మసీద్ మౌజన్ స్థానిక ముస్లింలు పాల్గొన్నారు.

యోగాతో ప్రశాంతత

కారంచేడు: చిన్నతనం నుంచే తమ శారీరక, మానసిక స్థితిని మెరుగుపర్చుకోవడానికి యోగ తరగతులు ఎంతో దోహదపడతాయని స్వర్ణపాలెం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరశింహారెడ్డి అన్నారు. శనివారం స్వర్ణపాలెం, నందిగుంటపాలెం గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలల్లో నోబ్యాగ్‌డే నిర్వహించారు.

సాక్షి

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు

వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు

శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

చీరాల డివిజన్

90101 55593 (చీరాల)

Office mail : sakshiongads@gmail.com